
సాక్షి
విశాఖపట్నం
ఆదివారం । 23 । జూలై । 2023





అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

విశాఖపట్నం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 08933-228221 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
భీమిలి	రూ.1,160/-	విశాఖపట్నం నార్త్	రూ.1,400/-
విశాఖపట్నం ఈస్ట్	రూ.1,400/-	విశాఖపట్నం వెస్ట్	రూ.1,400/-
విశాఖపట్నం సౌత్	రూ.1,400/-	గాజువాక	రూ.1,400/-

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

గిరిజనుల జీవితాల్లో వెలుగులు



గిరిజన మహిళా పారిశ్రామికవేత్తను సత్కరిస్తున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర, నృత్య ప్రదర్శనతో అదరగొడుతున్న గిరిజన మహిళలు

- ముఖ్యమంత్రి జగన్‌తో సాధ్యమైంది
- ఉపముఖ్యమంత్రి రాజన్నదొర
- ప్రారంభమైన రాష్ట్రస్థాయి గిరిజనోత్సవాలు

బీచ్‌రోడ్డు: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించి మా జీవితాల్లో వెలుగులు నింపారని ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి పి.రాజన్నదొర అన్నారు. రాష్ట్ర గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ(టీసీఆర్ అండ్ టీఎం) ఆధ్వర్యంలో వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో శనివారం రాష్ట్రస్థాయి గిరిజన ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పాడేరులో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడంతో పాటు గిరిజనుల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టామన్నారు. గిరిజనులకు భూ హక్కు కల్పించడం వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీసుకున్నారని తెలిపారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయన్నారు. గిరిజన సంస్కృతి చాలా గొప్పదని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న గిరిజన పారిశ్రామిక వేత్తలను ఘనంగా సన్మానించారు.

అలరించిన నృత్యాలు.. ఆకట్టుకున్న స్టాళ్లు

ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఐటీడీఏ కేఆర్‌పురం, రంపచోడవరం నుంచి కొమ్ముకోయ నృత్యం, చింతూరు ఐటీడీఏ నుంచి రేల కొమ్ము కోయ నృత్యం, పాడేరు ఐటీడీఏ నుంచి థింసా, పార్వతీపురం ఐటీడీఏ నుంచి కంది కొత్తలు నృత్యం, సీతంపేట ఐటీడీఏ నుంచి సవర తాంగ్సెంగ్ నృత్యాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. గిరిజనులు తీర్చిదిద్దిన వివిధ కళాఖండాలు ఆకట్టుకున్నాయి. గిరిజన క్రాఫ్ట్ వస్తువులు, వెదురు మైనంతో చేసిన ఆట బొమ్మలు, ఆహార ఉత్పత్తులు ఆకర్షణగా నిలిచాయి. జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, జీసీసీ చైర్‌పర్సన్ స్వాతిరాణి, టీసీఆర్ అండ్ టీఎం మిషన్ డైరెక్టర్ రవీంద్రబాబు పాల్గొన్నారు.


కళాకారులతో కలిసి నృత్యం చేస్తున్న రాజన్నదొర

కుమ్మేసిన వాన!

- పెందుర్తిలో 7.5 సెం.మీలు
- నగరంలోనూ భారీ వర్షం
- నేడు, రేపూ కొనసాగే అవకాశం


నగరంలో కురుస్తున్న వర్షం

సాక్షి, విశాఖపట్నం: వాన కుమ్మేసింది. శనివారం ఉదయం చిరుజల్లులకే పరిమితమైన వర్షం సాయంత్రానికి ఊపందుకుంది. అలా మొదలైన వాన రాత్రి వరకూ కురుస్తూనే ఉంది. దీంతో నగరం తడిసి ముద్దయింది. కొన్ని చోట్ల తేలికపాటి వర్షం కురవగా మరికొన్ని ప్రాంతాల్లో భారీగా కురిసింది. నగరంలోని పలు ప్రాంతాలతో పాటు పెందుర్తి, గోపాలపట్నం, గాజువాక, విశాఖ రూరల్, ఆనందపురం మండలాల్లోనూ వర్షం తీవ్రత కనిపించింది. అత్యధికంగా పెందుర్తిలోని నరవలో 7.4 సెం.మీల వర్షపాతం రికార్డయింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తున్నాయి. విశాఖ జిల్లాలో రానున్న రెండు రోజులు వానలు కొనసాగుతాయని వాతావరణ శాఖ ప్రకటించింది.

ఎక్కడెక్కడ? ఎంతెంత? (సెం. మీలలో)

మండలం	ప్రాంతం	వర్షపాతం
పెందుర్తి	నరవ	7.5
గోపాలపట్నం	గోపాలపట్నం	6.4
గోపాలపట్నం	సింహాచలం	6.2
విశాఖ రూరల్	అడవివరం	4.8
మహారాణిపేట	మహారాణిపేట	4.3

ఐదు రైల్వేస్టేషన్లలో జనాహారం



తాటిచెట్లపాలెం: వాల్తేర్ డివిజన్ పరిధిలోని ఐదు రైల్వేస్టేషన్లలో 'జనతా ఖానా' అందుబాటులోకి వచ్చింది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, రాయగడ, కోరాపుట్ స్టేషన్లలో మొదటి విడతగా శనివారం ఈ కౌంటర్లు ప్రారంభించారు. మరిన్ని స్టేషన్లను గుర్తించి, ఆ స్టేషన్లలో కూడా ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు వాల్తేర్ డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ తెలిపారు. ప్రయాణికుల రైళ్లలో జనరల్ కోచ్‌లు వెనుక వైపు లేదా ముందు వైపు ఉంటాయి. ఆయా స్టేషన్లలో రైళ్లు ఆగినపుడు ప్రయాణికులకు అవసరమైన ఆహార పదార్థాలు కొనుగోలు చేసేందుకు కౌంటర్ల వద్దకు పరుగులు తీయాల్సి వస్తుంది. పైగా నాణ్యమైన భోజనం దొరికే పరిస్థితి ఉండదు. అందుకే జనతా ఖానా కౌంటర్లను రైల్వే శాఖ ఏర్పాటు చేసింది. ఈ రైల్వే స్టేషన్లలో సాధారణ బోగీలు ఆగే చోట ఈ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ రూ.20కు ఎకానమీ భోజనం, రూ.50కు కాంబో భోజనం లభిస్తుందని డీఆర్‌ఎం తెలిపారు. సాధారణ ప్రయాణికులకు జనతా ఖానా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.



విద్యుత్ చౌర్యం వ్యవహారంలో ఇద్దరిపై వేటు

- పెందుర్తి డీఈఈ సత్యనారాయణ, జేఏఓ అన్నపూర్ణయ్యలు సస్పెండ్
- ఉత్తర్వులు జారీ చేసిన ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వితేజ్

సాక్షి ఎఫెక్ట్..

దొండపర్తి: అరకోటి విద్యుత్ చౌర్యం వ్యవహారంలో ఏపీఈపీడీసీఎల్ అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. వరాహ లక్ష్మీ నృసింహస్వామి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అనధికారికంగా విద్యుత్‌ను వినియోగించిన విషయం వెలుగులోకి రావడంతో ఇందుకు ఇద్దరు ఉద్యోగులను బాధ్యులను చేస్తూ వేటు వేశారు. పెందుర్తి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(డీఈఈ) సిహెచ్.వి.సత్యనారాయణ, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ టి.వి.ఎస్.అన్నపూర్ణయ్యలను సస్పెండ్ చేస్తూ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వితేజ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రూ.10.26 లక్షలు విద్యుత్ బిల్లులు చెల్లించలేదన్న కారణంగా వరాహ లక్ష్మీ నృసింహస్వామి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ విద్యుత్ కనెక్షన్‌ను విద్యుత్ శాఖ అధికారులు ఈ ఏడాది జనవరి 7న తొలగించారు. దీంతో సదరు సంస్థ ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.9.47 లక్షలు చెల్లించి విద్యుత్ కనెక్షన్‌ను పునరుద్ధరించాలని దరఖాస్తు చేసుకుంది. విద్యుత్ కనెక్షన్ మంజూరు కోసం వెళ్లిన అధికారులు కంగుతున్నారు. విద్యుత్ కనెక్షన్ తొలగించినప్పటికీ సదరు ట్రస్ట్ నిర్వాహకులు అనధికారికంగా 1,82,428 యూనిట్లు వినియోగించినట్లు గుర్తించా రు. ఈ యూనిట్ల విలువ రూ.53,42,489గా నిర్ధారించారు. ట్రస్టు అనధికారికంగా విద్యుత్‌ను వినియోగించే విషయంలో సంస్థ అధికారులు, సిబ్బంది పాత్ర ఉందన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. లక్షల యూనిట్లు వినియోగిస్తున్న గమనించని కారణంగా డీఈఈ సత్యనారాయణ, జేఏవో అన్నపూర్ణయ్యలపై సంస్థ సీఎండీ సెస్పెండ్ చేశారు. దీనిపై శాఖాపరమైన విచారణకు ఆదేశించా రు. విచారణ పూర్తయ్యే వరకు ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్ దాటి వెళ్లకూడదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గిరిధర్

విశాఖ లీగల్ : ప్రజలకు సత్వర న్యాయం అందించడమే లోక్ అదాలత్ లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక లోక్ అదాలత్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కక్షిదారులు తమ వాజ్యాలను దాఖలు చేసినప్పుడే ఫలితాలు కోరుకుంటారని, వాటిని అందించడమే లక్ష్యంగా న్యాయస్థానాలు పనిచేయాలన్నారు. మెట్రోపాలిటీ సెషన్స్ జడ్జి ఎస్ శ్రీదేవి, న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి ఎన్.వి.శేషమ్మ, న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చింతపల్లి రాంబాబు, పైలా శ్రీనివాస్, బిఎస్ లతా ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, సంస్థల ప్రతినిధులు. కక్షిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గిరిధర్ వివిధ బీమా కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ప్రత్యేక అదాలత్ సాయంత్రం వరకు కొనసాగింది.

10 లక్షల మందికి ఉపాధి కల్పనే ధ్యేయం

కేంద్ర సహాయమంత్రి కపిల్ మోరేశ్వర్


నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులతో కేంద్ర సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్

సీతంపేట: దేశంలో 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు భారత ప్రభుత్వం గతేడాది అక్టోబర్ నుంచి రోజ్‌గార్ మేళాలు నిర్వహిస్తోందని కేంద్ర పంచాయతీరాజ్ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ అన్నారు. అక్కయ్యపాలెంలోని పోర్టు స్టేడియంలో శనివారం జరిగిన రోజ్‌గార్ మేళాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా శనివారం జరిగిన 7వ రోజ్‌గార్ మేళాలో 70వేల మందికి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తూ.. నియామకపత్రాలు అందజేసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, పోస్టల్, కస్టమ్స్, రైల్వే, నౌకాదళం, ఎఫ్‌సీఐ, ఏఐఐఎంఎస్ రంగాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. రోజ్‌గార్ మేళాను ఢిల్లీలో ప్రధాని మోదీ ప్రారంభించగా.. ఆయన ప్రసంగాన్ని ఎల్‌ఈడీ స్క్రీన్లపై మంత్రి వీక్షించారు. అనంతరం 145 మందికి నియామకపత్రాలు అందజేశారు. ఇన్‌కం ట్యాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ మిథిలేష్ కుమార్, కస్టమ్స్ చీఫ్ కమిషనర్ సంజయ్‌పంత్, అదనపు కమిషనర్ ఆర్.వి.ప్రదమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ రద్దు

మహారాణిపేట : జోడుగుళ్లపాలెం బీచ్‌లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించ తలపెట్టిన 13వ విడత సాగర తీర స్వచ్ఛత కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఓ ప్రకటనలో తెలిపారు. వర్షాల వల్ల ఈ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.


నైపుణ్య లేమి స్టార్టప్‌లకు శాపం!

- దేశంలో 90 శాతం స్టార్టప్‌లు నిలదొక్కుకోవడం లేదు
- ఎంటర్‌ప్రైజింగ్ భారత్ సదస్సులో నిపుణులు




సదస్సులో మాట్లాడుతున్న రావు తటవర్తి

సాక్షి, విశాఖపట్నం: స్టార్టప్ కంపెనీలు నిలదొక్కుకోలేకపోవడానికి నైపుణ్యవంతమైన ఉద్యోగుల కొరత కూడా ఒక కారణమని నిపుణులు పేర్కొన్నారు. దేశంలో ఏర్పాటు చేసిన స్టార్టప్‌ల్లో 90 శాతం విఫలమవుతున్నాయని ఇందుకు పలు అంశాలు దోహదం చేస్తున్నాయని చెప్పారు. వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఎరీనాలో శనివారం జరిగిన ఎంటర్‌ప్రైజింగ్ భారత్ సదస్సులో నిపుణులు మాట్లాడారు. భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ (బీసీటీ) వైస్ ప్రెసిడెంట్, జీవీపీ విద్యా సంస్థల డైరెక్టర్ ప్రొఫెసర్ రావు తటవర్తి మాట్లాడుతూ ఎంతో ఆసక్తితో స్థాపించిన స్టార్టప్‌లు రెండు మూడేళ్ల తర్వాత నడపలేకపోతున్నారన్నారు. ఇందుకు స్కిల్డ్ మ్యాన్‌పవర్ లోటు, మార్కెట్‌కు అవసరమైన వాటిని ఉత్పత్తి చేయకపోవడం వంటివి కారణాలు కావచ్చున్నారు. ఐఆర్‌ఎంఏ ప్రొఫెసర్ సి.శంభుప్రసాద్ మాట్లాడుతూ దేశంలో 10–15 ఏళ్లుగా ఔత్సాహికులు పెరుగుతున్నారని, యువత సరైన ఉపాధి అవకాశాలను ఎంచుకోలేక పోతున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ రెగ్యులర్ జాబ్‌నే కోరుకుంటున్నారన్నారు. గ్రామీణ భారతంలో మంచి మార్కెటింగ్ అవకాశాలున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరో నిపుణుడు సంజయ్ ఆనందరామ్ మాట్లాడుతూ స్టార్టప్‌ల నిర్వాహకులు, ఔత్సాహికులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వ్యాపారంలో ముందుకు సాగాలని సూచించారు. దేశంలో 65 వేల ఎంఎస్‌ఎంఈలుండగా వాటిలో 75 శాతం సంస్థలకు సొంత వెబ్‌సైట్‌లు, డిజిటల్ ప్లాట్‌ఫాంలు లేవన్నారు. రంగ్‌దే సహ వ్యవస్థాపకుడు ఎన్‌కే రామకృష్ణ యువ ఔత్సాహికులకు సూచనలు చేశారు. అనంతరం హాజరైన యువతీ యువకుల సందేహాలకు నిపుణులు సమాధానాలిచ్చారు. ఆర్థిక స్థోమత లేని, అనుభవం లేని వారు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా విజయం సాధించడం ఎలాగో సూచించాలని కోరారు. ఇలాంటి వారు రాణించడానికి దోహదపడే ఆన్‌లైన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, తమకున్న సామర్థ్యం, మార్కెట్లో డిమాండ్ దేనికుంది? వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ముందడుగు వేయాలని ప్రొఫెసర్ శంభు ప్రసాద్ సూచించారు. సదస్సులో వరుణ్ జామి, వివిధ స్టార్టప్ కంపెనీల వ్యవస్థాపకులు, సీఈవోలు పాల్గొన్నారు.



Parents Day Greetings
- Advt Feature

Happy Parents Day
3 BHK LUXURY FLATS FOR SALE
READY TO OCCUPY. NO GST
Land Owner Share Flats
Burugupalli Arya



1230 sft. South Facing
near KOMMADI Junction, Vizag
9182800764, 9849839734

గిరిజనుల సంక్షేమానికి ఎనలేని కృషి

కొమ్మాది: భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా జీవో నంబర్ 46 ద్వారా గిరిజనుల సంక్షేమానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. రుషికొండలోని గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ భవన్‌లో శనివారం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ జీవో ద్వారా గిరిజన, మైనారిటీ పిల్లలకు నాణ్యమైన విద్య, ఆరోగ్యం, భోజనం, తాగునీరు, వసతి భవనాలు అందిస్తున్నట్లు తెలిపారు. కుల ధ్రువీకరణ సమస్యలు, రహదారుల నిర్మాణం, విద్య, వసతి సౌకర్యాలు, ఆర్టికల్ 275 (1), సికిల్ సెల్ వ్యాధి నిర్మూలన మిషన్, గర్భిణుల వసతి గృహాలు, బైక్ అంబులెన్స్, వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల నిర్మూలనకు చర్యలు వంటి అంశాలపై సమీక్ష చేశారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WELLFARE INSTITUTE OF SCIENCE TECHNOLOGY & MANAGEMENT
WISTM
Pinagadi (Village), Pendurthy (Mandal), Visakhapatnam-531173.
Phone : 9912032099 & 9948888661.
Email:wistmengg@gmail.com, Website: www.wistm.edu.in
FACULTY & STAFF RECRUITMENT
WISTM/Advt/2023-24/01 Dated: 23-07-2023
Applications are invited for
Professors, Assoc.Professors & Asst.Professors for the departments of CIVIL, CSE, ECE, EEE, MECH & HBS
Also required: Accounts Officer, Office Assistant & Lab Technicians
Qualification and salary as per AICTE Norms. Salary is not a constraint for deserving candidates. Interested candidates can mail their resumes to wistmengg@gmail.com on or before 26-07-2023.
Note: Mention the department name in the subject line of the Email. Qualification for Accounts officer: M.Com/B.Com with Certified Tally Version ERP9 or above (Experienced candidates are preferred). PRINCIPAL

అందరినీ అలరిస్తుంది 'బ్రో'

హీరో సాయి ధరమ్ తేజ్

దాబాగార్డెన్స్: సుప్రీంహీరో సాయి ధరమ్ తేజ్ శనివారం నగరంలో సందడి చేశారు. జగదాంబ థియేటర్‌లో 'బ్రో' మూవీ ట్రైలర్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం మధురానుభూతినిచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. సినిమా టీజర్‌కి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ నెల 28న ఈ సినిమా విడుదలవుతుందని చెప్పారు. అందరూ హెల్మెట్లు పెట్టుకుని ప్రయాణించాలని అభిమానులకు పిలుపునిచ్చారు. సినిమా రిలీజ్ రోజున మళ్లీ కలుద్దామంటూ ప్రసంగాన్ని ముగించారు. సాయిధరమ్ తేజ్‌ను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు థియేటర్‌కు వచ్చారు.



మాట్లాడుతున్న సాయిధరమ్ తేజ్

కౌమారదశ కీలకం

- పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గిరిధర్

విశాఖ లీగల్: కౌమార దశలో బాలల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ అన్నారు. బాల నేరస్తులు, కౌమార దశలో చేపట్టవలసిన జాగ్రత్తలు, అవగాహనపై విశాఖ జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవ ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. తెలిసీ తెలియని విజ్ఞానం, సెల్‌ఫోన్లు ఇతర సాంకేతిక, సామాజిక అంశాలు బాలలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయన్నారు. ముఖ్యంగా చిన్న వయసులో బాలలు నేరస్తులుగా మారడం వారి బంగారు భవితకు గొడ్డలి పెట్టుగా మారుతుందన్నారు. సీబీఐ కోర్టు న్యాయమూర్తి సీఎస్ మూర్తి మాట్లాడుతూ లైంగిక దాడుల నుంచి బాలికలను రక్షించడాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. కౌమార బాలల చట్టంలోని పలు అంశాలను వివరించారు. ఒకటో అదనపు ప్రధాన మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సీహెచ్ యుగంధర్ కౌమార బాలల సంరక్షణ చట్టంలోని పలు సెక్షన్లను వివరించారు.

TENDER NOTICE
SECURITY GUARDS AND HOUSEKEEPING REQUIRED
Office of the Joint Commissioner (ST) requires 4 Security Guards and 4 Housekeeping personnel for the Commercial Taxes Complex, Chinagadili Village, Visakhapatnam for One Year i.e 01.08.2023 to 31.07.2024. The due date /time for submission of sealed Tender is 17.00 Hrs on 30.07.2023.
For details Contact 9949992395
Sd/- Joint Commissioner(ST)

ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LTD
(A Government of Andhra Pradesh Undertaking)
Industrial Estate, Visakhapatnam-530007. Phone : 0891-2550227 Email:zm.viz.apiic@nic.in
E – Procurement Tender Notice
Visakhapatnam District
Short Tender Notice Nos.13 to 21/ZM/APIIC/VSP/2023-24, Dated: 18.07.2023.
and Short Tender Notice Nos.22/ZM/APIIC/VSP/2023-24, Dated: 20.07.2023.
Date of Bid download starts from: 22.07.2023 at 8.00PM (for Short Tender Notice nos.13 to 22) to : 31.07.2023 up to 1.00PM
Last date of submission of Bid : 31.07.2023 upto 3.00PM (for Short Tender Notice nos.13 to 22)
Note: The details of Tender Notice and Bid documents can be downloaded from
Website : www.apeprocurement.gov.in
Zonal Manager, Regular Zone, APIIC Ltd., Visakhapatnam Dist.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

■ VEDA Educational Consultancy For All UG / PG / Ph.D Admissions in Universities / College, Edn Certificatas, Transeripts Career Guidance / Counselling, Job Opportunities, Etc. Ph : 93475 62708 [V- 794570]

■ ONE SITTING 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA, BCA, MBA, Nursing Pharmacy, Dip. In VET. B.Tech., from Recog., Universities in India. (for Discont.) Exam in August. ✆ : 73383 76874 [R-56]

HOME TUITIONS

■ S.S.Home Tuitions LKG-PG, SSC / CBSE / ICSE, INTER (IIT/ NEET / EAMCET, +1, +2), Dip & B.Tech (All Bran) Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 4640]

Real Estate

ENGINEERS

■ రికార్డ్ ఇంజనీర్స్ – గృహనిర్మాణాలు, ఇంటీరియర్ అభివృద్ధి పనులు, అనుబంధ సివిల ఇంజనీరింగ్ పనులు చేపట్టుటకు ఏర్పడిన ఒక నిర్మాణ సంస్థ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 91546 99909 [R-5986]

FLAT FOR SALE

■ పెందుర్తి ప్రశాంతినగర్‌లో రూ. 25 లక్షలకే 2BHK ఫ్లాట్ అమ్మకం. కార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యం ఉంది. ఫోన్ : 88941 99419 [V- 2037]

■ New 2 BHK-1050 Sft. Flat for sale with Interiors, Ready to occupy at RTC Colony, Madhurawada, Vizag. Ph : 98662 37777 [V- 8782]

■ 38 లక్షలకే 2 BHK 950 Sft. E & W / F కార్ పార్కింగ్‌తో ఆరిలోవ హెల్త్ సిటీజోన్ వద్ద బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకంనకు కలదు. సంప్ర : R.K. – 99129 18899 [V- 3102]

■ Brand New ready to Move 1350 Sq.Ft. 3BHK Flats for Sale in Atchutapuram with 1 Year rental Agreement. Ph : 62811 59714 [V- 6198]

■ 930 Sft. North facing, 3rd floor Simhapuri Colony, Phase-II, VUDA - SVLN Colony, Backside of Varshini Homes. Ph : 97013 48081, 85006 69546 [V- 3697]

■ Dlx. Flat for sale, 1110 Sft. 2BHK E/F, W/F, Nr. Sujathanagar, Very close to BRTS Road, Ready to occupy. Contact : 98666 66900, 97003 67967 [V- 3695]

■ Flats for sale 2 BHK 1050 Sft, 930 sft, 780 sft, Near Sujata Nagar, Near Vepagunta, Laxmipuram area. Ph : 80192 24991, 85005 28563 [V- 10734]

■ Brand New 2 BHK Apt. Flat 1140 Sft @ Boyapalem Very Close to NH-16 & IIAM Visakhapatnam for Sale. Cont : 98485 53615 [V- 3083]

■ *** కాకినాడలో మెగా గేటెడ్ కమ్యూనిటీలో Sft. 3,800/-లకే 1,2,3,4 BHK Flats. 80% బ్యాంక్‌లోన్. ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. ✆ : 95152 55355; 99484 68074 [R-1199301]

■ 3BHK 1475 SFT రీసేల్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. ఎండాడ విశాఖపట్నం కావలసిన వారు సంప్రదించండి.8885252404. [C-785927]

VILLAS FOR SALE
2 & 3 BHK Duplex Villa for Sale in Villas Project at ANAKAPALLI
45&55 Lakhs Including GST
98480 39898
70138 77535

FLATS FOR SALE
DNR Residency, IVth Floor Ind. Flat Ready to occupy, N/F, 1900 Sft. UDS-63 Sqd's MSR Layout, Behind Durga Thetre, Madhurawada. Car Park, Gen, Lift, CC Cameras, Modern Ketchen, & Full Cupboards, Interior Decoration, Bank Loan.
Contact : Ch.S.SARMA
98489 44996

FLATS FOR SALE
1350 sft WEST facing
@ SEETHANNA GARDENS
near Punjab Hotel Jn.
MADHAVADHARA
contact: 95502 55999

FLATS FOR SALE
2 BHK, 1225 Sft & 1110 Sft.
NEW FLATS
VAISAKHI SKYLINE
Yandada, Vizag.
8184815118
8520957200

■ READY TO OCCUPY, HARSHA RESIDENCY. 2BHK, 1200SQ.FT. + CAR PARKING, FULLY FURNISHED AT 80 FEET ROAD, VENKATADRI NAGAR, SUJATHA NAGAR, VSP. PH: 8764366909, 9346234992 [HA-94149]

FOR RENT

■ For Rent Commercial Space 1485 Sft. + 1417 Sft = 2902 Sft. @ 4th Floor, Navaranta Trade Centre, Beside Meghalaya Hotel. Contact : 98491 23328 [V- 17752]

GODOWN TO - LET

■ To - Let Godown for Rent with 2000 Sft Shed Near to Highway Opp : Cricket Stadium, PM Palem. Ph : 98487 98168, 98481 47534 [V- 1976]

HOUSE FOR SALE

■ గాజువాక తుంగ్లాం దగ్గర సింగిల్ పోర్షన్ ఇల్లు 25 లక్షలకి అమ్మబడును. లేదా ఈ ఇంటి పై 12 లక్షలు అప్పుగా కావలెను. డైరెక్ట్ పార్టీస్ : 73864 14017 [V- 794473]

■ 1) విశాఖ GVMC పరిధిలో పెందుర్తి ప్రశాంతినగర్‌లో 127 చ॥గ॥లు E/F ఇల్లుకట్టి ఇవ్వబడును. ధర రూ. 72 ల॥. 2) GVMC పరిధిలో 127 చ॥గ॥లో ఇల్లు కట్టి ఇవ్వబడును. ధర రూ. 72 ల॥. ఫోన్ : 97012 94269, 99666 95392 [V- 10877]

■ పెందుర్తి జుత్తాడలో 130, 150 చ॥గ॥ ఇండువిద్యువల్ G+1, 2 BHK N/F, S/F 30' రోడ్ హైవేకి 200 మీటర్ల దూరంలో & 6 లైన్స్‌కి 1/2 కి.మీ. దూరంలో అమ్మకం. ఫోన్ : 99493 47651, 85229 04114 [V- 797236]

■ పెందుర్తి – సరిపల్లి – వాటర్‌వరల్డ్ ఎదురుగా 133, 148, 162 చ॥గ॥ & భాష్యం స్కూల్ దగ్గర 120, 135, చ॥గ॥లో E/N/F సెల్లార్ + 2 BHK క్రొత్త ఇల్లులు అమ్మకం. ఫోన్ : 99669 90080 [V- 2551]

LAND FOR SALE

■ విశాఖపట్నం నుండి రఘు కాలేజ్ దగ్గరలో తారు రోడ్డు ప్రక్కన 1 ఎకరం మామిడి తోట అమ్మకమునకు కలదు. ఫోన్ : 91107 99289 [V-794584]

■ 2acr Land 500 mts from beach at pudimadaka near Atchutapuram suitable for beach resorts also investors. @4cr. Ph : 97045 64060, 90006 42047 [V- 10833]

VILLA FOR SALE
5000 Sft., 405 Sq.Yds, Blue Marino, Navaratna Estates, Chepaluppada, Bhimili Beach Road, Vizag.
9849122678

LAND FOR SALE
Land an extent of 60 Acres in one Location, situated at KONDAVALASA Village, near to Madduvalasa Reservoir, near to KVR INDUSTRIES (PVT) LTD (PAPER MILL), RAJAM -532127, Vizianagaram District.
8978366770

TDR FOR SALE
with Complete Transfer Process
88975 66991

LAND FOR SALE
7.5 ఎకరాల మామిడితోట అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం, వేంపాడ టోల్గేట్ నేషనల్ హైవేని ఆనుకొని 30అ॥ రోడ్ అమ్మకమునకు కలదు.
90906 04086

PLOT FOR SALE

■ NH-16 పెందుర్తి నుండి ఆనందపురం 6 లైన్స్ హైవే ప్రక్కన శొంఠ్యాంలో 250 చ॥గ॥ బిట్టు అమ్మకంనకు కలదు. సంప్రదించండి : 78937 65837 [V- 797230]

■ అనకాపల్లి టౌన్ DIET కాలేజీకి ఎదురుగా సుమారు 20 సెంట్లు స్థలము అమ్మకమునకు కలదు. సంప్రదించండి : 92474 78601 [V- 2780]

■ LP No.20/2010/V, DTCP Approved. 707 Sq.yds., W/F & 200 Sq.yds., N/F, Plots in Veduruwada, Atchutapuram. Ready for Construction. 1 Sq.yd. 9,500/-. Cont : 70753 09888 [V-2034]

■ Open Plots For Sale. VUDA Apporved Layout in Villas Project Anakapalli. Cont : 98480 39898, 70138 77535 [V-780432]

■ 388.89 Sq.Yds. Plot 50x70 Plot No : 81 East 60 Feet Road Facing at Savaravalli, 100 Meters from Highway with Bank Loans. Ph : 88855 67211 [V- 10850]

■ తగరపువలస ఓక్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్‌కి 1 కి.మీ దూరంలో DTCP లేఅవుట్‌లో 233 గజాలు సౌత్ ఫేసింగ్, 40 Ft. రోడ్డు మొ॥ సౌకర్యాలతో అమ్మకానికి కలదు. ఫోన్ : 94625 55999 [V- 2779]

■ తగరపువలస Avanthi Engg College Road చిప్పాడ Main Road "DTCP Approved" Layoutలో 220 Sq.yards Plot అమ్మకానికి కలదు. Cont : P. Srinivas : 99485 30016 [V-2042]

■ Spot Registration VMRDA RERA Approved Plots Sale @ Kothavalasa, Bhogapuram & Atchutapuram for more Details. Ph : 99492 33989 [V- 794677]

■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి 12 లక్షలకే, 1BHK Flat @ అచ్యుతాపురం. ఫోన్ : 88852 87788 [V- 794662]

■ హైవే ఫేసింగ్ VUDA ప్లాట్లు @ విజయనగరం 5th బెటాలియన్ / కోనాడ / ఆనందపురం & భోగాపురంలలో స్పాట్ రిజిస్ట్రేషన్‌తో, తగ్గింపు ధరలతో కలవు. ఫోన్ : 96661 70208 [V- 2759]

■ గాజువాకకు 20 కి.మీ., దేశపాత్రునిపాలెంకు 6 కి.మీ దూరంలో Sq.yds-2,900/-. ఎల్ఆర్ఎస్ ఫామ్ ల్యాండ్ సైట్స్ కలవు. రూ.3,500/-. ఫోన్ : 91542 33332 [V- 791069]

PLOTS FOR SALE
450 Sq. Yds VUDA Approved, East Facing, 2 KM from Sheelanagar Highway, Opp. Tusali Garden, JAGGAYAPALEM.
0891-2746529
9246624529

PLOT FOR SALE
గాజువాక దరి GVMC పరిధి స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ ప్రక్కన 79వ వార్డు దేశపాత్రునిపాలెంలో 100 గజాలు ఇంటి స్థలం రూ. 8.75,000/-
BANK LOAN సదుపాయం
91601 91101

SITE FOR SALE Akkayyapalem
444 Sq. Yards Site 50x80 Feet Size 40 Feet Road Facing Next to National Highway, Akkayyapalem, Abid Nagar, Nr.Andhra Bank, No Mediators.
Plz Contact : 94404 34156

■ భోగాపురం సవరవిల్లి దగ్గర్లో VMRDA / APRERA అప్రూవ్ లేఅవుట్‌లో 100% డవలప్‌మెంట్స్‌తో Plots అమ్మకంనకు కలవు బ్యాంకులోన్ సౌకర్యం. ఫోన్ : P. శ్రీనివాస్ : 99485 30016 [V- 642]

■ VMRDA / VUDA రెడీ టు డెవలప్‌మెంట్ Plots @ ఆనందపురం ఫ్లవర్ మార్కెట్ & VZM ఐనాడ జం॥, 111 గజాలు @ 14.50 లక్షలు, 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. సంప్ర : 73308 11149 [V- 2768]

■ కొండకర్ల, ఆవ దగ్గర 10సెంట్లు (500 గజాలు) స్థలం అమ్మకానికి కలదు. ఆసక్తిగల వారు సంప్రదించండి. ఫోన్ : 9848193729 [H-788730]

■ హైదరాబాద్ పరిసరప్రాంతాలలో హయత్ నగర్, రామోజి ఫిల్మ్ సిటీ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు కొనబడును. నో బ్రోకర్స్. ఫోన్ : 9553973999, 6303049720 [H-1340]

SITE FOR SALE

■ లంకెలపాలెం - అనకాపల్లి మధ్య మారేడిపూడి హైవేకి ఆనుకొని కమర్షియల్ స్థలం 336 & 672 గజాలు (N/F) గజం ధర 16,000/- మరియు సర్వేపట్నం బలిఘట్టంలో శ్రీరామ్‌నగర్ లే అవుట్‌లో 4 సెంట్లు రెండు రోడ్ల కార్నర్ 40'రోడ్‌లో అమ్మకం. ఫోన్ : 98851 66445 [V- 797237]

■ East Facing 27x40 Sq.yds Site for Sale. GVMC Approved Plan Yellapuvanipalem, Gopalapatnam, VSP. Cont : 92905 75652 [V-10828]

TO - LET

■ For Rent Best Business Location for Offices / Call Centers / Coaching Centers / Educational Institutes 12500 Sft. Total 4 Floors (1,2,3,4) @ Suraj Towers Ramatalkies road, Opp. Asilmetta Bus Stop, Vizag. Call : 98491 23328 [V- 17751]

■ డూప్లెక్స్ ఫ్లాట్ అద్దె కొరకు అధునిక వసతులతో కూడిన 3140 SFT ఫుల్లీ ఫర్నిషెడ్ మరియు డబుల్ కార్ పార్కింగ్ కలిగిన డూప్లెక్స్ ఫ్లాట్ LIC క్వార్టర్స్ వెనుక కె.ఆర్.ఎం.కాలనీ, విశాఖపట్నంలో అద్దెకొరకు కలదు. 9182137769, 9849398894 [S-1195993]

TO-LET COMMERCIAL

■ 2250 Sft & 1800Sft Duplex Offices with Marble flooring & Cup boards, Balayya Sastri layout, Behind 4th town P.S, 9963324242, 9848199077 [G-7250]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Services

■ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్, టీమ్ లీడర్స్ కి లీడ్స్ (బయర్స్ / ఇన్వెస్టర్స్) డేటా కావలెనన్న, డిజిటల్ మార్కెటింగ్ సర్వీసెస్ కావలెనన్న. ఫోన్ :8341488088 [HA-3858]

జ్యోతిష్యాలయం

■ శ్రీ సమ్మక్క సారక్క కోయ గురూజీ, ఎటువంటి సమస్యలకైనా ఫోన్లోనే జ్యోతిష్యం చెప్పబడును. ప్రేమ, పెళ్లి, విద్యా, ఉద్యోగం, వ్యాపారం, భార్య భర్తల గొడవలు, లక్ష్మీ నిలకడ, సంతానం, ఆరోగ్యం, స్త్రీ / పు వశీకరణం ఏ సమస్యకైనా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ : 83419 99700 [V- 778142]

ASTROLOGY

■ ICAS వైజాగ్ ❖ జ్యోతిష్యం ❖ వాస్తు సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు, ❖ Online / Offline ❖ అడ్మిషన్లు జరుగుచున్నవి ❖ క్లాసులు : ప్రతీ శని, ఆదివారాలలో @ గాయత్రి కాలేజ్, ద్వారకానగర్, & @ అమర్ కాన్సెప్ట్ స్కూల్, NAD కొత్తరోడ్డు - జొన్నలగడ్డ శ్రీనివాస్, ఫోన్ : 99666 66659, 94413 89808, www.icasindia.org [V- 7456]

BUSINESS OFFER

■ S.Foundation కంపెనీకి ప్రాతినిధ్యంవహించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కనీస అర్హతను కల్గి మంచి నైపుణ్యం కల్గిన ఏజెంట్స్ కావలెను. జీతం+Incentives ఇవ్వబడును.9045058168 [T-1191473]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ : 9310515624, 8800496710 [DA-38443]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :– బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :– 98484 88068/ 77992 23300 [V- 10745]

INDUSTRY FOR SALE

■ Industry for Sale, Steel Melting Industry is in good running condition for sale. Please Contact : 98491 17086 [V- 6197]

OLD AGE HOME

■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్ : 98482 99968, 93907 96693 [V-11636]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2012]

■ సుధాకర్ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ హైటెక్ మిషన్‌తో అతితక్కువ ఖర్చుతో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా 10 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 98488 06516, 90149 03518 [V-2040]

TV REPAIRS

■ LED TV Repairs Home Services Qualified Eng's (Sony, Samsung, LG, VU, TCL, MI, Toshiba, Oneplus etc.) all Brands 40 Y. Exp. Ph ;89850 81786 [V-797241]

Wanted

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు 10th, to డిగ్రీ చదివిన ప్రెషర్స్ Female కంప్యూటర్ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ ప్రోసెసింగ్ మేనేజర్స్ కావలెను. ఫోన్ : 93938 98904 [V-794579]

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 9346276788. [M-1221462]

■ Wanted Primary and Pre-primary Teachers to teach Nursery to 5th (E.M) Sal : 10,000/- to 15,000/-. Contact : Sri Gayatri Vidyanilayam, Maddilapalem and MVP Colony. Ph : 88855 50429, 92466 12798 [V- 36492]

■ Wanted Experienced Civil Engineer in Housing Projects & Interior @ Rusikonda, Vizag. Salary based on Experience, send ur Resume to pkrprojects@yahoo.co.in. Ph : 98661 29992 [V- 3101]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు M/F మార్కెటింగ్ టీమ్, Rtd. ఉద్యోగులు కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత, నో ఫీల్డ్ వర్క్ వర్క్‌ఫ్రమ్ హోమ్ సౌకర్యం. ఫోన్ 99485 30016, - పి.శ్రీనివాస్ [V- 644]

■ Wanted Teachers Higher Classes : Maths, Physical Science Springdalls Public School, New Gajuwaka. Ph : 98481 99867 [V- 797245]

■ Wanted Exp. Lady Teacher for LKG, UKG with Hindi and English Speaking skills. *School in Akkayyapalem. Ph : 76809 01724 [V- 3696]

■ Autocad D'Men with ITI / Diploma with 2-10 Yrs. Exp. on Training and Job or Full Time Job on Pharma Company Drgs. Cont : 94940 04655 [V- 10865]

■ 10 Optometrist - B.Sc Optom / Diploma Optom; 1 Pharmacist - D.Pharma / B.Pharma; 2 Patient Care Professional - Degree Pass; 1 Male OT technician, Staff Nurse - B.Sc Nursing; Vasan Eye Care, Vizag & Gajuwaka Branches. umesh.joshi@asgeyehospital.co. Ph : 72070 21997, 88750 20418 [V- 10876]

■ పెందుర్తి బ్యాంక్ Valuer's ఆఫీస్ నందు వర్క్ చేయుటకు డిప్లొమో సివిల్ Male అభ్యర్థి / Female Data Entry ఆపరేటర్ కావలెను. వాల్యువర్ ఆఫీస్‌లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఫోన్ : 95057 99599 [V- 794585]

■ రైల్వేలో హౌస్ కీపింగ్, క్లీనింగ్ హెల్పర్లు, వైజాగ్ పోర్ట్‌లో సెక్యూరిటీగార్డులు, HR సూపర్‌వైజర్ కావలెను. RSR, CMR - జిల్లా కోర్టు నుంచి జగదాంబ రోడ్డు, వైజాగ్. ఫోన్ : 87904 11889, 77029 59468 [V-1147]

■ రిసెప్షనిస్ట్ మరియు వంటమనిషి - (స్త్రీలు మాత్రమే) MVP కాలనీ, సీతమ్మధార, HB కాలనీ, మద్దిలపాలెం పరిసర ప్రాంతాల వారు కావలెను. టైమింగ్స్ : 4pm to 9pm. ఫోన్ : 83175 04311 [V-1129]

■ Wanted Marketing Executives. Part - Time or Full Time. Salary Negotiable. Contact : 93464 10329, 79936 40075 [V- 2013]

■ ప్రముఖ టెలికాం కంపెనీలో కంప్యూటర్ ఆపరేటర్ M/F కావలెను. విద్యార్హత ఇంటర్ పాస్, స్మార్ట్ ఫోన్ కంపల్సరీ. మద్దిలపాలెం వారికి ప్రాధాన్యత. ఫోన్ : 91531 26999, 81259 97234 [V- 2038]

■ Required Technicians for IFB franchaisee MVP Colony, Freshers can apply. Salary 9K+Incentive, 2 Wheeler must. Ph : 97019 98628 / 80081 19307 [V- 797225]

■ విశాఖడెయిరీ మిల్క్‌బూత్ షాపు నందు పనిచేయుటకు 25 సం॥లోపు Boys / Girls కావలెను. అర్హత 8th-10th పాస్ / ఫెయిల్, కైలాసగిరి రోడ్, విశాలాక్షినగర్. ఫోన్ : 85009 32496, 73964 62489 [V- 797238]

■ NBFC / Banking లో వర్క్ చేయుటకు రికవరీ ఎగ్జిక్యూటివ్స్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ & టెలికాలర్స్ (కంప్యూటర్ నాలెడ్జి ఉండాలి) కావలెను. సంప్ర : 89850 39037, 99662 04274 [V- 797235]

■ Aditya Real Estate మార్కెటింగ్ చేయుటకు GM's (M/F) కావలెను. శాలరీ & కమిషన్ కలదు. సెల్ : 78935 72037 [V-10782]

■ Wanted Teachers Female for Primary Classes All Subjects and Academic Incharge Ideal Lead School VUDA Phase I, Rajeevnagar Road, Kurmannapalem. Ph : 80740 51881 [V- 6194]

■ Wanted: Godown Manager & Floor Incharge for a Reputated Company in pendurthi Experience Required or freshers. Sal : 15K. ✆ : 79958 33314 [B-1165464]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383 [G-781708]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఫ్రీ వసతి+ భోజనం. జీతం: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9848571888 [HA-424]

■ Wanted Gun Men with Valid License to Work in Bank Contact: 9032979999, 9705781999 [HA-788503]

■ JOB VACANCY: TIK PVT. LTD. Age: 18 to 45 yrs, Qul: 10th to Any Degree, Salary: 18000/- to 25000/- Contact: ✆ 8074612837. [T-774213]

■ కార్పొరేట్ లోన్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.5 సం॥లు ఎక్స్‌పీరియన్స్. అర్హత: MBA Or MCA, వయస్సు: 35 సం॥ లోపు, జీతం: 25 వేలు to 30 వేలు మరియు ఇన్సెంటివ్స్. వివరాలకు సంప్రదించండి : 81257 66318. [NA-11492]

FACULTY TEACHERS

■ English Teachers's Skill Enhancing Workshop Free for MA in English Freshers Send UR Details. Ph : 9248481331 [HA-13948]

సినిమా వార్తల కోసం లాగిన్ అవ్వండి
www.sakshi.com



సాక్షి వార్తల కోసం లాగిన్ అవ్వండి www.sakshi.com

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫ్లాట్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీస్, కావలెను
మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:
మురళీనగర్, మాధవధార : 90101 33346
NAD, కంచరపాలెం : 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి : 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్ : 90100 55116
దాబాగార్డెన్స్, జగదాంబ : 90101 96663
MVP కాలనీ, మద్దిలపాలెం, గాజువాక : 97059 33394
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+5% జి.ఎస్.టి. అదనం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
అసెట్ రికవరీ బ్రాంచి
డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, వెంగలరావుపేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 93245 17291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్థి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / చార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది. 10-08-2023న "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి, ఋణగ్రహీత / హామీదారులకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం : 10-08-2023, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు (10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

(1) ఋణగ్రహీత పేరు : (1) మెసర్స్ హైపవర్ ఎలివేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం. 39-3-24/1, 48 బస్సు రోడ్, మసీదు దగ్గర, మురళీనగర్, విశాఖపట్నం-530007 (2) డా॥ మొహమ్మద్ ఇస్మాయిల్, తండ్రి కె.యస్.ఎమ్. ఘణి (లేటు) డి.నెం. 3-66, సిరిగూడ నగర్, ఎండాడ, విశాఖపట్నం-530045 మరియు హామీదారు (లు) / తనఖాదారు (లు) : (3) మొహమ్మద్ అలీ, తండ్రి కె.యస్.ఎమ్. ఘణి (లేటు) డి.నెం. 3-66, సిరిగూడ నగర్, ఎండాడ, విశాఖపట్నం-530045 (4) మొహమ్మద్ జియాఉద్దిన్, తండ్రి మొహమ్మద్ నూరుద్దిన్, డి.నెం. 21-44-4, నౌరోజి రోడ్, హరిజన్ ఎన్‌క్లేవ్, పందిమెట్ట జంక్షన్, మహారాణిపేట, విశాఖపట్నం-535002. (5) మొహమ్మద్ రోష్ని భర్త. మొహమ్మద్ ఇస్మాయిల్, డి.నెం. 3-66, సిరిగూడ నగర్, ఎండాడ, విశాఖపట్నం-530045. (6) శ్రీమతి మొహమ్మద్ అమీనా (హామీదారు / తనఖాదారు 15-08-20న మరణించినారు) చట్టపరమైన వారసులు (1) మొహమ్మద్ సయ్యద్ మొహమ్మద్, భర్త మొహమ్మద్ అమీనా, ఎస్.నెం. 60ఎ, డి.నెం. 6-59, బిఆర్‌టిఎస్ రోడ్ దగ్గర, ప్రశాంతినగర్, వేపగుంట, విశాఖపట్నం-530047, (2) మొహమ్మద్ ముభాషిరా తండ్రి మొహమ్మద్ అమీనా, ఎస్.నెం. 60ఎ, డి.నెం. 6-59, బిఆర్‌టిఎస్ రోడ్ దగ్గర, ప్రశాంతినగర్, వేపగుంట, విశాఖపట్నం-530047.

తేది.30-06-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 7,65,55,528.19 (అక్షరములా ఏడు కోట్ల అరవై ఐదు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల ఇరవై ఎనిమిది రూపాయల పందొమ్మిది పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

స్థిరాస్థి వివరములు : జీవియమ్‌సి, విశాఖపట్నం, తాటిచెట్లపాలెం, వార్డు నెం. 32, ముస్లిం తాటిచెట్లపాలెం ఏరియా, దొండపర్తి గ్రామం, ఎస్ నెం. 44/2, దగ్గర డోర్ నెం. 45-3-9 లో 1176 చదరపు గజముల ఖాళీ భూమి ఎమ్.డి.నూరిద్దిన్, ఎమ్.డి.జియాఉద్దిన్, ఎమ్.డి.షాహబుద్దిన్ & ఎమ్.డి మున్సిరుద్దిన్ గారికి చెందినది.

**రిజర్వుధర : రూ॥ 3,64,50,000/- (అక్షరములా మూడు కోట్ల అరవై నాలుగు లక్షల యాభై వేలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ 36,45,000/- (అక్షరములా ముప్పై ఆరు లక్షల నలభై ఐదు వేలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 4,00,000/- (అక్షరములా నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)**

(2) ఋణగ్రహీత పేరు : (1) శ్రీ పోలిన వెంకట రవికిరణ్, తండ్రి శ్రీ పోలిన బాబూరావు, డి.నెం.58-20-13/3, అల్లూరి సీతారామరాజునగర్, బుచ్చిరాజుపాలెం, ఎన్ఏడి జంక్షన్ దగ్గర, విశాఖపట్నం-530027. (2) శ్రీ పోలిన వెంకట రవికిరణ్, తండ్రి పోలిన బాబూరావు, డి.నెం. 58-21-7/1, ఏపిఎస్ఇబి కాలని, సీతారామరాజునగర్, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం-530026.

తేది.30-06-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 61,03,518.31 (అక్షరములా అరవై ఒక్క లక్షల మూడు వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

స్థిరాస్థి వివరములు : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా మరియు విశాఖపట్నం ఎస్ఆర్ఓ లిమిట్స్, బ్లాక్ నెం.7, శివాలయం వార్డు, లైట్ హౌస్ దగ్గర, ఎగువ బీచ్ రోడ్‌కు పడమర వైపున పూర్వం బ్రైట్ హౌస్ మరియు ఇప్పుడు కూల్చివేయబడింది. సర్వే నెం. 462 & 463, అసెస్‌మెంట్ నెం.1086168178, పాత డోర్ నెం. 23-22-4, ప్రస్తుత డోర్ నెం. 23-23-4, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎండార్స్‌మెంట్ ఇ-ఆఫీస్ నెం. 277434/2020, తేది.04-08-2020, ప్రకారం 259.64 చ॥గ॥ల స్థలం మరియు అనుభవం ప్రకారం 262 చ॥గ॥లు లేదా 219.066 చ॥మీ॥ల విస్తీర్ణం. హద్దులు : తూర్పు : బీచ్ రోడ్, దక్షిణం : ఠాగూర్ గారి ఇల్లు కొల్లూరి శేషగిరి రావు గారు కొనుగోలుచేసినారు, పడమర : శ్రీ కొల్లూరి శేషగిరిరావు గారి ఇల్లు మరియు రోమన్ కాథలిక్ మిషన్ యొక్క పవిత్ర హృదయ చర్చి కాంపౌండ్, ఉత్తరం : రోమన్ కాథలిక్ మిషన్ ఇల్లు.

కొలతలు : తూర్పు : 25' 4" మరియు 8'.9", దక్షిణం : 72'.6" , పడమర : 28'.9", ఉత్తరం : 50'.3" మరియు 25'

**రిజర్వుధర : రూ॥ 74,00,000/- (అక్షరములా డెబ్బై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ 7,40,000/- (అక్షరములా ఏడు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 80,000/- (అక్షరములా ఎనభై వేల రూపాయలు మాత్రమే)**

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది. 15-07-2023
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి